


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

ప్రతిపక్షాలను వేధించేందుకు ఏపీఎస్?డీఆర్?ఐను ఆయుధంగా వాడుతున్నారు. విధేయుడైన వ్యక్తిని ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని వేధిస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరిపైనా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. టీడీపీ నేతలు, కుటుంబసభ్యులే లక్ష్యంగా తప్పుడు కేసులు. సీఐడీని జేబుసంస్థగా మార్చుకుని ప్రత్యర్థులను వేధిస్తున్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ నేతలను టార్గెట్ చేశారు. - చంద్రబాబునాయుడు

సునీత ప్రశ్నలపై జగన్ నోరువిప్పాలి: వర్ల 4

శరత్ అక్రమ అరెస్టుపై మండిపడ్డ ప్రత్తిపాటి, కొల్లు, ఆనంద్‌సూర్య, అంగర 5

విద్యారంగం ఉద్ధరణ ముసుగులో జగన్ దోపిడీ - కొల్లు రవీంద్ర 6

# అన్న జగన్‌రెడ్డికి ఓటు వెయ్యవద్దు!

## హంతకులు పాలకులు కారాదన్న చెల్లెలు సునీత



- వివేకా హత్యకేసులో జగన్‌పై సంచలన వ్యాఖ్యలు
- విచారణలో జ్యాప్యాన్ని ప్రశ్నించిన సునీత
- జగన్‌రెడ్డిని సీబీఐ ఎందుకు ప్రశ్నించలేదు?
- హంతకులకు ఎందుకు అండగా ఉంటున్నారు
- దోషులను శిక్షిస్తానన్న హామీ ఏమైంది?
- తన పోరాటానికి ప్రజలు మద్దతు కోరిన సునీత
- ఎన్నికల్లో పోటీ చేసే సంకేతం
- అన్న జగన్ వ్యక్తిత్వాన్ని ఎండగట్టిన చెల్లెలు

- వివరాలు 2 పేజీలో..



48 కౌంట్‌డౌన్ కామెంట్రీ



పెత్తందారులతో మనం క్లాస్ వార్ చేస్తున్నాం. నేను చేసిన పనుల్లో ఒక్క శాతమైనా చంద్రబాబు చేశారా? మనతో తూగలేని చంద్రబాబు అండ్ కో మనతో యుద్ధానికి సిద్ధమా?: జగన్

వికృతమూ.. విధ్వంసము
జమిలి నేత మీరు కదా..?
అంత గొప్ప నియంతతో
చంద్రబాబు తూగగలడా!?

సామాన్యుల ముక్కుపిండి
బడుగులనూ బాది బాది
ఉసురు తీసె జ.మో.రెతో
చంద్రబాబు తూగగలడా!!

నిన్ను నువ్వె నమ్మలేవు
నిన్ను నువ్వె పొందలేవు
బతుకులేని ఒంటరితో
చంద్రబాబు తూగగలడా!!

పాలనలో విధ్వంసం
నైజంలో రాక్షసత్వం
రాష్ట్రానికి దరిద్రంతో
చంద్రబాబు తూగగలడా!!

-మహాదేవ

## ప్రత్యర్థులపై వేధింపులకు
# ఆయుధంలా డీఆర్ఐ

- రాజకీయ కక్షల కోసం వ్యవస్థల దుర్వినియోగం
- టీడీపీ నేతలే లక్ష్యంగా అక్రమ కేసులు
- గతంలో సీఐడీ, ఇప్పుడు డీఆర్ఐ
- ప్రభుత్వ తప్పుడు చర్యలను అడ్డుకోవాలి
- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు చంద్రబాబు లేఖ

2



## నేడు టీడీపీలోకి వేమిరెడ్డి, లావు

- చంద్రబాబు సమక్షంలో చేరనున్న ఎంపీలు
- నెల్లూరు, గురజాలలో రా..కదలిరా సభలు
- 4న రాప్తాడు సభతో ముగియనున్న రా.. కదలిరా సభలు
- శ్రేణుల్లో జోష్ నింపుతున్న అధినేత ప్రసంగాలు

4

# ఆదుకోవటం మా కర్తవ్యం



- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత
- యలమంచిలి నియోజకవర్గంలో నిజం గెలవాలి

3

## నీళ్లడిగితే చంపేస్తారా?

- పల్నాడులో గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపటం దుర్మార్గం
- టీడీపీ వాళ్లకు నీళ్లెందుకు ఇవ్వరు అని ప్రశ్నిస్తే ప్రాణాలు తీసేస్తారా
- జగన్ పాలన రాతియుగం కాక మరేంటి?
- మండిపడ్డ అచ్చెన్నాయుడు

4

# అన్న జగన్‌రెడ్డికి ఓటు వెయ్యవద్దు!

## హంతకులు పాలకులు కారాదన్న చెల్లెలు సునీత

- వివేకా హత్యకేసులో జగన్‌పై సంచలన వ్యాఖ్యలు
- విచారణలో జ్యాప్యాన్ని ప్రశ్నించిన సునీత
- సీబీఐ జగన్‌రెడ్డిని ఎందుకు ప్రశ్నించలేదు?
- హంతకులకు ఎందుకు అండగా ఉంటున్నారు
- దోషులను శిక్షిస్తానన్న హామీ ఏమైందీ?
- తన పోరాటానికి ప్రజలు మద్దతు కోరిన సునీత
- ఎన్నికల్లో పోటీ చేసే సంకేతం
- అన్న జగన్ వ్యక్తిత్వాన్ని ఎండగట్టిన చెల్లెలు



గత ఐదేళ్ళుగా రాష్ట్ర ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్న వివేకానందరెడ్డి హత్య విషయంలో అన్న జగన్‌మోహన్‌రెడ్డి పాత్రపై చెల్లెలైన డాక్టర్ సునీతా రెడ్డి శుక్రవారం నాడు సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తూ పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు కోరారు. ఢిల్లీ లో నిర్వహించిన ప్రతికా సమావేశంలో తండ్రి వివేకానంద రెడ్డి దారుణ హత్య, గత ఐదేళ్ళుగా విచారణలో జరిగిన జాప్యం, ఈ మొత్తం కాండలో జగన్‌రెడ్డి పాత్ర గురించి సుదీర్ఘంగా ఆమె వివరించారు. వివేకా హత్యకేసులో ఇప్పటికే పలుమార్లు సీబీఐ ముందు, పలు కోర్టుల్లోనూ వాంగ్మూలాలిచ్చిన సునీత కేసుకు సంబంధించిన విషయాలపై బాధ్యతాయుతంగా ఆచితూచి మాట్లాడారు.

అయితే.. జగన్‌రెడ్డి పార్టీకి మాత్రం రానున్న ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేయవద్దని ప్రజలకు సూటిగా, స్పష్టంగా సునీతారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలా చేయడానికి కారణాలను కూడా ఆవిడ వివరించారు. హంతకులు పాలకులుగా ఉండరాదని కుండబద్దలు కొట్టి చెప్పారు. సమాజంలో ప్రముఖుడైన తన తండ్రి వివేకానందరెడ్డి హత్యకు గురైనా.. సంబంధిత కుట్రదారులు, హంతకులెవరో ఇంతవరకు గుర్తించలేదని, అలాంటి దుర్మార్గులకు తగు శిక్ష పడకపోతే సమాజమంతా నేరమయమవుతుందని, కుట్రదారులు, హంతకులకు అండగా ఉండేవారు అధికారంలో ఉంటే ఇలాగే జరుగుతుందని సునీత ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ళుగా తాను న్యాయపోరాటం చేస్తున్నానని, కేసు విచారణలో ఆశించిన ప్రగతి జరగలేదని, తన పోరాటానికి ప్రజల మద్దతు కావాలని ఆవిడ కోరారు. ఇటువంటి నేపథ్యంలో.. ప్రజలు ఎటువంటి భయాలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వెయ్యవద్దని విజ్ఞప్తి చేశారు.

### ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఓటమికి పిలుపునిచ్చిన మీరు రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తారా అని ఒక విలేకరి అడుగగా.. అందుకు అవకాశాలున్నాయని, ఇంతవరకు ఒక నిర్ణయం తీసుకోలేదని సునీత తెలిపారు. ఒక వేళ పోటీచేస్తే వైఎస్ కుటుంబ సభ్యుల మద్దతు ఉన్నా లేకపోయినా, న్యాయాన్ని సమర్థించే ప్రజల మద్దతు మాత్రం ఉంటుందన్నారు. తాను న్యాయ పోరాటం ప్రారంభించినప్పటి నుండి దాదాపు అన్ని పార్టీల నాయకులు, అన్ని వర్గాల వారు తనకు మద్దతు తెలిపారంటూ వారందరికి సునీత ధన్యవాదాలు తెలియజేశారు.

### జగన్‌రెడ్డిని సీబీఐ ఎందుకు ప్రశ్నించలేదు?

తన తండ్రి హత్య గురించి జగన్‌రెడ్డి పరస్పర భిన్నమైన వ్యాఖ్యలు చేశారని, మొదట గుండెపోటుతో మరణించారని వ్యాఖ్యానించి తరువాత గొడ్డలి వేటుకు బలైయ్యారని చెప్పారని, ఈ మొత్తం కేసులో సీబీఐ ఆయనను ఎందుకు ప్రశ్నించలేదని సునీత అన్నారు. వివేకా హత్య సమాచారం జగన్‌రెడ్డికి చేరిన వైనం నుంచి, అవినాష్‌రెడ్డి వంటి దోషులు అరెస్టు తప్పించుకొని తిరగటం, ఇతర దోషుల ప్రవర్తన, విచారణలో జరుగుతున్న తీవ్ర జాప్యం వరకు జగన్‌రెడ్డి సర్వం తానై వ్యవహరించినట్లు స్పష్టమైందని, ఆయన మరల అధికారంలోకి రాకూడదని, వస్తే హంతకులకు అండగా ఉంటారని సునీత పునరుద్ఘాటించారు. తనను, తన భర్తను సీబీఐ ప్రశ్నించిందని, విజయసాయిరెడ్డిని ఇంత వరకు ఎందుకు విచారించలేదని అడిగారు.

### జగన్‌రెడ్డిని ఎండగట్టిన సునీతారెడ్డి

తనను గురించి తానుతరుచుగా ఘనంగా చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని డాక్టర్ సునీతారెడ్డి పత్రికా సమావేశంలో పలువిధాలుగా ఎండగట్టారు.

1. మాటతప్పను.. మడమ తిప్పను అని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి..తన తండ్రి హంతకుల ను వీలైనంత త్వరలో పట్టుకుని శిక్ష పడేలా చేస్తానని తనకు హామీ ఇచ్చి పూర్తిగా విద్రోహానికి పాల్పడ్డాడని.. ఇచ్చిన హామీకి పూర్తి భిన్నంగా వ్యవహరించాడని సునీత అన్నారు.
2. నా అక్కలు.. నా చెల్లెళ్ళు అంటూ పల్లివేసే జగన్‌రెడ్డి సొంత చెల్లెళ్ళకే అన్యాయం చేసారని సునీత వ్యాఖ్యానించారు.
3. విశ్వసనీయత నా బలం అంటూ చెప్పుకునే ముఖ్య మంత్రి వివేకా హత్య కేసులో ఆది నుంచి వ్యవహరించిన తీరు అతన్ని నమ్మక ద్రోహిగా నిలబెట్టిందని ఆమె చెప్పారు.
4. దుష్టచతుష్టయంతో పోరాడుతున్నానని చెప్పుకునే ముఖ్యమంత్రి సొంత బాబాయిని హత్య చేసిన దుష్టులకు ఎందుకు అండగా ఉంటున్నాడని నిలదీశారు.
5. పెత్తందారులతో పోరాడుతున్నానని మాట్లాడే ముఖ్యమంత్రి సొంత బాబాయినే చంపిన పెత్తం దారుల పక్షాన ఎందుకు ఉంటున్నాడని చెల్లెలు సునీత ప్రశ్నించారు.

### పత్రికా సమావేశం ఎందుకు?

రెండు కారణాలతో తాను పత్రికా సమావేశం పెట్టానని సునీతారెడ్డి తెలిపారు. వివేకా హత్యకేసులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని మీడియా ద్వారా వివరించి విచారణను సీబీఐ వేగిర పరిచేలాచేయడం,తన న్యాయ పోరాటానికి ప్రజల మద్దతుకోరటం ప్రధాన ఉద్దేశాలని సునీత వివరించారు.

హంతకులు పాలకులుగా ఉండకూడదని, సమాజ వికాసానికి తోడ్పడే ప్రజాస్వామ్యం గెలవాలని, కేవలం తన స్వార్థం, తన వారి మేలు మాత్రమే కోరుకునే వారికి ప్రజలు మద్దతు ఇవ్వకూడదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు న్యాయం వైపు నిలబడి నిరంతరం మోసాలకు పాల్పడే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ఓడించాలని డాక్టర్ సునీతా రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### విచారణలో జాప్యం

2019 మార్చిలో తన తండ్రి హత్యజరిగిన వెంటనే ప్రతిపక్ష నాయకునిగా సీబీఐ విచారణ కోరిన జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తన వైఖరి మార్చుకోవడం, విచారణ జరుపుతున్న సీబీఐ అధికారులపై కేసులు,వారికి అవరోధాలు సృష్టించడం, సహకరించకపోవడం, పలురకాల ఒత్తిళ్లు తీసుకురావడంతో కేసు విచారణలో తీవ్ర జాప్యం జరిగి హంతకులు తప్పించుకు తిరగడంపై సునీతారెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై 12 సీబీఐ కేసులు నమోదై 11 ఏళ్ళు పై బడినా ఇంకా న్యాయ విచారణ మొదలు కాలేదని..వివేకా హత్య కేసుకు కూడా అదే గతి పడుతుందేమోనన్న ఆందోళన ఉందని ఆమె అన్నారు. సీబీఐ విచారణ రెండడుగులు ముందుకు, మూడడుగులు వెనక్కు అన్న చందంగా సాగుతుందని, విచారణను శీఘ్రతరం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

అన్న జగన్‌రెడ్డి అండతో అవినాష్‌రెడ్డి స్వేచ్ఛగా తిరగగలుగుతున్నాడని.. ఆయనకు శిక్ష పడాలని.. తప్పకుండా పడుతుందని, అది జరగాలంటే త్వరలో న్యాయ విచారణ మొదలుకావాలని డాక్టర్ సునీతా రెడ్డి ఆశించారు. ఈ కేసులో తన పాత్ర ఏమీలేక పోతే శీఘ్ర నేరపరిశోధన, న్యాయ విచారణల పట్ల ఆత్రుత చెందవలసిన అవినాష్ రెడ్డి పలు వాయిదాలు కోరి జాప్యానికి కారణమవ్వడం గమనించవలసిన విషయమన్నారు.

# ప్రత్యర్థులపై వేధింపులకు ఆయుధంలా డీఆర్ఐ

- రాజకీయ కక్షల కోసం వ్యవస్థల దుర్వినియోగం
- టీడీపీ నేతలే లక్ష్యంగా అక్రమ కేసులు
- గతంలో సీఐడీ, ఇప్పుడు డీఆర్ఐ
- ప్రభుత్వ తప్పుడు చర్యలను అడ్డుకోవాలి
- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు చంద్రబాబు లేఖ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటూ తమ పార్టీ నేతలను వేధిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ అక్రమ కేసులు పెడుతోందన్నారు. గవర్నర్ జోక్యం చేసుకుని ప్రభుత్వ చర్యలను నిలువరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు చంద్రబాబు శుక్రవారం ఒక లేఖ రాశారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు అక్రమ అరెస్టును ప్రస్తావిస్తూ ఏపీఎస్ డీఆర్ఐ దుర్వినియోగాన్ని లేఖలో తెలియపరిచారు. ప్రభుత్వ విభాగాల ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడు. డీఆర్ఐ ద్వారా టీడీపీ నేతలను బెదిరించి ఆర్థికంగా, రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రతిపక్షాలను వేధించేందుకు డీఆర్ఐని ప్రభుత్వం ఆయుధంగా వాడుకుంటోంది. అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వరరెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని టీడీపీ నేతలను లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కూడా ఈ విభాగం ద్వారా కేసుల పెట్టి ఇబ్బందులు పెట్టారు. మళ్లీ ఇప్పుడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను కేసులో ఇరికించి అరెస్టు చేశారు. శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. అయినా డీఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ సీతారామ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో



ప్రభుత్వం జరిమానా విధించి విచారణ జరుపుతోంది. కేంద్ర సంస్థ అయిన డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటలిజెన్స్ విచారణ చేస్తుండగానే మళ్లీ అదే అంశాన్ని ఏపీఎస్ డీఆర్ఐ విచారణకు స్వీకరించడం ఆశ్చర్యంగా ఉంది. టీడీపీ నేతలు, కుటుంబ సభ్యులే లక్ష్యంగా తప్పుడు కేసులను ప్రభుత్వం బనాయిస్తోంది. అసలు రాష్ట్రంలో డీఆర్ఐ ఎందుకు ఏర్పాటు చేశారు...దాని లక్ష్యాలు ఏమిటి? కేవలం టీడీపీ నేతలను వేధించడమే డీఆర్ఐ పనా? రాష్ట్రంలో డీఆర్ఐ ఏర్పడ్డాక ఎన్ని కేసులు నమోదు చేసింది? ప్రభుత్వం సీఐడీని జేబు సంస్థగా మార్చుకుని ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోంది. ఇప్పుడు మళ్లీ కొత్తగా డీఆర్ఐ ద్వారా ప్రత్యర్థులను ఆర్థికంగా, రాజకీయంగా బలహీనపరిచే కుట్ర చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో డీఆర్ఐ వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందనే భయంతో టీడీపీ నేతలను టార్గెట్ చేసి వేధిస్తున్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక పనులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. గవర్నర్ తక్షణం జోక్యం చేసుకుని ఏపీఎస్ డీఆర్ఐని దుర్వినియోగం చేసే ప్రభుత్వ చర్యలను అడ్డుకోవాలని చంద్రబాబు కోరారు.

చైతన్యరథం

# ఆదుకోవటం మా కర్తవ్యం

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత
- యలమంచిలి నియోజకవర్గంలో నిజం గెలవాలి

యలమంచిలి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్ర బాబు కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పని చేసే కార్యకర్తలకు ఎల్లవేళలా,అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. సొంత కుటుంబాల కన్నా పార్టీనే మిన్నగా భావించే కార్యకర్తలుండటం టీడీపీ అదృష్టమన్నారు. అలాంటి కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవటం తమ కర్తవ్యంగా భావిస్తున్నానన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్ర బాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపానికి గురై మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పేందుకు భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనకాపల్లి పార్ల మెంటు పరిధిలోని యలమంచిలి నియోజకవర్గంలో ముగ్గురు కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరా మర్శించారు. మృతి చెందిన కార్య కర్తల చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబసభ్యు లను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయా కుటుంబాలను పరామర్శించటంతో పాటు,ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

భువనేశ్వరి తొలుత యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, కాకర్లపల్లి గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 4వ తేదీన గుండెపోటుతో మృతిచెం దిన వస అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు. తరువాత అదే మండలం, గవర్ల అనకాపల్లి గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 1వ తేదీన గుండెపోటుతో మృతి చెందిన మతుర్తి వెంకటరావు కుటుంబాన్ని పరామర్శిం చారు. చివరగా అదే గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 26న గుండెపోటుతో మృతిచెందిన పెంటకోట వెంకటరమణ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు.







## టీడీపీ కార్యకర్త కుమార్తెకు ఎన్టీఆర్ ట్రస్టులో ఉచిత విద్య

*- భరోసా ఇచ్చిన భువనేశ్వరి*



యలమంచిలి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుమార్తెకు ఉచిత విద్య అందిస్తానని పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, కాకర్లపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వాస అప్పారావు కుటుంబాన్ని భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. అప్పారావు కూతురు సునీత చదువుపట్ల చాలా ఆసక్తిగా ఉందని, ఆర్థిక సమస్యల వల్ల చదువులో ముందుకు వెళ్లలేకపోతోందని కుటుంబ సభ్యులు భువనేశ్వరికి వివరించారు. వెంటనే భువనేశ్వరి స్పందించి సునీతకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఉచిత విద్య అందిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అప్పారావు కూతురు సునీతకు ఉచిత విద్య, వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత విద్య అందిస్తానని చెప్పిన భువనేశ్వరికి సునీత, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన 9వ విడత 'నిజం గెలవాలి'

- నాలుగు రోజుల్లో 16 కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- అరకు కాఫీకి ప్రశంసలు



విశాఖ(చైతన్యరథం): ఉమ్మడి విశాఖ జిల్లాలో భువనేశ్వరి నిజం గెలవాలి పర్య టన శుక్రవారం ముగిసింది. స్కిల్ డెవ లప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్ర బాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మన స్తాపానికి గురై మృతి చెందిన పార్టీ కార్య కర్తల కుటుంబాలను ఓదార్చి, ఆర్థిక సాయం అందించేందుకు భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందు లో భాగంగా 9వ విడత నిజం గెలవాలి పర్యటన అరకు, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాల్లో నాలుగు రోజుల పాటు సాగింది. అరకు, పాడేరు, చోడవరం, యలమంచిలి నియోజకవర్గాల్లో నాలుగు రోజుల్లో 16మంది కార్యకర్తల కుటుంబా లను భువనేశ్వరి పరామర్శించారు. అర కులో 1, పాడేరులో 4, చోడవరంలో 4, యలమంచిలి నియోజకవర్గంలో 7 కుటు ంబాలను కలిసి, ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందచేశారు.



ఈ పర్యటనలో అరకులో ప్రకృతి అం దాలను తిలకించి భువనేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు. అరకు కాఫీ బాగుందని చంద్రబాబుకు తెలిపారు. పాడేరులో గిరి జన మహిళలతో ముఖాముఖి నిర్వహిం చారు. చంద్రబాబు గతంలో చేసిన అభి వృద్ధి, అందించిన సంక్షేమాన్ని గిరిజను లకు గుర్తుచేశారు. నాలుగు రోజుల పర్య టనలో కార్యకర్తలు, ప్రజలను చైతన్య వంతం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని, హక్కుల్ని కాపాడాలని కోరారు. అధికార వైసీపీ ఎన్నిఅడ్డంకులు సృష్టించినా ధైర్యం గా ఎదుర్కొంటూ,ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

# నేడు టీడీపీలోకి వేమిరెడ్డి, లావు




- చంద్రబాబు సమక్షంలో చేరనున్న ఎంపీలు
- నెల్లూరు, గురజాలలో రా..కదలిరా సభలు
- 4న రాప్తాడు సభతో ముగియనున్న రా..కదలిరా సభలు
- శ్రేణుల్లో జోష్ నింపుతున్న అధినేత ప్రసంగాలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు రా..కదలిరా సభలు శనివారం నెల్లూరు, గురజాల నియోజకవర్గాల్లో జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోనూ ఈ సభలు నిర్వహించాలని తలపెట్టిన చంద్రబాబు తొలుత ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని కనిగిరిలో రా..కదలిరా సభలకు శ్రీకారం చుట్టారు. అప్పటినుండి అప్రతిహతంగా 22 సభలు భారీ జనస్పందనతో నిర్వహించారు. నెల్లూరులో శనివారం మధ్యాహ్నం జరిగే సభ 23వది. సాయంత్రం నర్సరావుపేట పార్లమెంటు పరిధిలోని గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో 24వ సభ జరుగుతుంది. చివరగా 4వ తేదీ అనంతపురం పార్లమెంటు పరిధిలోని రాప్తాడులో జరిగే సభతో రా..కదలిరా సభలు ముగుస్తాయి.

నెల్లూరు, దాచేపల్లిలో జరిగే సభల్లో చంద్రబాబు సమక్షంలో పలువురు ప్రముఖులు టీడీపీలో చేరనున్నారు. ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి నెల్లూరు సభలో టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. టీడీపీలో వేమిరెడ్డి చేరికతో నెల్లూరు జిల్లాలో వైసీపీకి గట్టి దెబ్బ తగలనుంది. జగన్‌రెడ్డి కుట్రపూరిత రాజకీయాలను తట్టుకోలేక వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్న వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి భారీస్థాయిలో ఆ పార్టీ నాయకులను తనవెంట తీసుకెళుతున్నారు. మార్చి 2వ తేదీ ఉదయం వీపీఆర్ కన్వెన్షన్‌లో జరిగే కార్యక్రమంలో చంద్రబాబు సమక్షంలో వీపీఆర్ దంపతులు టీడీపీలో చేరనున్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే స్థాయి కలిగిన నాయకుల నుంచి డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల నాయకులు వందలాదిమంది టీడీపీలో చేరనున్నారు. వేమిరెడ్డి రాజీనామా చేసిన మరుసటి రోజు నుంచే వైసీపీలో అలజడి పెరిగింది. రోజూ వైసీపీకి చెందిన కీలక నాయకులు తమ పదవులకు రాజీనామాలు చేస్తూనే ఉన్నారు. నెల్లూరు సిటీ, రూరల్, సూళ్లూరుపేట, గూడూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు, ఆత్మకూరు నియోజకవర్గాల నుంచి పలువురు కీలక నాయకులు టీడీపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ చేరికలతో టీడీపీ మరింత బలపడటంతోపాటు వైసీపీ కోటకు బీటలు వారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

అదే విధంగా దాచేపల్లిలో జరిగే సభలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు టీడీపీలో చేరనున్నారు. జగన్ వైఖరితో విభేదించిన కృష్ణదేవరాయలు ఇటీవలే వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన వెంట కూడా పలువురు నాయకులు టీడీపీలో చేరుతున్నట్లు సమాచారం.

రా..కదలిరా సభలకు జనం పెద్దసంఖ్యలో హాజరుకావటంతో పాటు, చంద్రబాబు ప్రసంగాలకు కూడా మంచి స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విధ్వంసక పాలనతో ప్రజా జీవనం ఎంత దుర్భరంగా మారిందో వివరిస్తూ చంద్రబాబు చేసిన ప్రసంగాలు జనాన్ని బాగా ఆకట్టుకున్నాయి. చంద్రబాబు ప్రసంగాలు కూడా గతానికి భిన్నంగా సాగుతున్నాయి. ప్రసంగాల్లో లెక్కలు, అంకెలు తగ్గించి సవాళ్లతో సూటిగా ప్రశ్నిస్తూ ఘాటుగా మాట్లాడుతున్నారు. రా.. కదలి రా సభల్లో ఆయన ప్రసంగాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఢీ అంటే ఢీ అంటూ మాటలతో మంటలు రేపుతున్నారు. చంద్రబాబు ప్రసంగాల సరళి మార్చి, జగన్ డైలాగులపై పంచ్‌లతో ఎదురుదాడి చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి డైలాగ్‌లను తనదైన స్టయిల్‌లో తిప్పికొడుతూ ఎదురు దాడి చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్‌రెడ్డి, ఇతర నేతలకు ఎక్కడికక్కడ కౌంటర్ ఇస్తూ టీడీపీ నేతలు, శ్రేణుల్లో చంద్రబాబు జోష్ నింపుతున్నారు. సిద్ధం అని జగన్ అంటే చంద్రబాబు వెంటనే సై అంటూ కౌంటర్ ఇచ్చారు. మద్యం రేట్లు, నిత్యావసరాల ధరలు, కరెంటు, ఆర్టీసీ ఛార్జీలపై జగన్ సాగిస్తున్న దోపిడీపై చిన్నచిన్న ప్రశ్నలు సంధించటం ద్వారా సభకు హాజరైన జనం నుండే సమాధానాలు రాబడుతున్నారు. 98 శాతం హామీలు అమలు చేశానని చెప్పుకుంటున్న జగన్‌రెడ్డికి కౌంటర్ ఇస్తూ... కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెచ్చావా.. మద్య నిషేధం అమలు చేశావా..సీపీఎస్ రద్దయిందా.. ఏటా జాబ్ క్యాలెండర్ ఇచ్చావా.. పోలవరం పూర్తి చేశావా.. రాజధాని కట్టావా.. కరెంటు బిల్లులు తగ్గించావా.. తొంభై ఎనిమిది శాతం పూర్తయిన హామీల్లో ఇవి లేవా అంటూ చంద్రబాబు అడుగుతున్న ప్రశ్నలకు జగన్ శిబిరం బిత్తరపోతోంది.

శనివారం ఉదయం 9.50 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి చంద్రబాబు హెలికాప్టర్‌లో బయలుదేరి 11.50కి నెల్లూరు మండలం కనపర్తిపాడు గ్రామం చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 1.30 వరకు అక్కడ రా..కదలిరా సభలో పాల్గొంటారు. అక్కడ నుండి 2.40కి హెలికాప్టర్‌లో బయలుదేరి గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లి మండలం కేశనపల్లి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల నుండి 6.30 వరకు కేశనపల్లిలో రా..కదలిరా సభలో పాల్గొని, రాత్రికి దాచేపల్లి పట్టణంలో బస చేస్తారు. ఆదివారం, 3వ తేదీ ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి 8.45కి బేగంపేట విమానాశ్రయం చేరుకుని, జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వెళతారు.

---

### టీడీపీ వాళ్లకు నీళ్లిచ్చేది లేదంటూ

## ట్రాక్టర్‌తో గుద్దించి చంపేశారు



రెంటచింతల: పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మల్లవరంలో తాగునీటి కోసం వెళ్లిన గిరిజన మహిళను ట్రాక్టర్‌తో తొక్కించి చంపేసిన దారుణ ఘటన కలకలం రేపింది. గ్రామంలో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడంతో సీనావతి సామిని అనే మహిళ అక్కడికి వెళ్లింది. తెదేపా వర్గానికి చెందిన వారికి నీరు ఇచ్చేది లేదని... వైకాపాకు చెందిన డ్రైవర్ ట్యాంకర్‌ను ముందుకు పోనిచ్చాడు. ఈ క్రమంలో వాహనం ఢీకొని బాధితురాలు తీవ్రంగా గాయపడింది. మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందింది. ఈ ఘటనను మాచర్ల తెదేపా ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెదేపా సానుభూతి పరులకు తాగునీరు సరఫరా చేయకుండా వైకాపా నేతలు దారుణంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నీటి కోసం వెళ్తే ట్రాక్టర్‌తో తొక్కించి చంపేస్తారా? అని మృతురాలి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మంగళగిరివాసుల మృతిపై యువనేత లోకేష్ దిగ్భ్రాంతి



మంగళగిరి(చైతన్యరథం): ఓ పెళ్లివేడుకలో పాల్గొనేందుకు వెళ్లి తిరిగివస్తూ గుంటూరు సమీపంలోని తక్కెళ్లపాడు వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో మంగళగిరి 4వవార్డుకు చెందిన గార్లపాటి సుబ్బమ్మ (50), గార్లపాటి శ్యామ్ (6), గార్లపాటి పావని (19) మృతిచెందడంపై టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు యువనేత లోకేష్ సంతాపం తెలిపారు. ఈ దుర్ఘటనలో గాయపడిన గార్లపాటి నాగలక్ష్మి (38), డ్రైవర్ శ్రీకాంత్ (31)లకు మెరుగైన వైద్యసాయం అందించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. గుంటూరు సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున కంకర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను కారు ఢీకొంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పిడుగురాళ్ల మండలం, జూలకల్లులో పెళ్ళికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# నీళ్లడిగితే చంపేస్తారా?

- పల్నాడులో గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపటం దుర్మార్గం
- టీడీపీ వాళ్లకు నీళ్లెందుకు ఇవ్వరు అని ప్రశ్నిస్తే ప్రాణాలు తీసేస్తారా
- జగన్ పాలన రాతియుగం కాక మరేంటి?
- మండిపడ్డ అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): తాగడానికి నీళ్లడిగితే చంపేస్తారా అని వైసీపీ మూకల అరాచకాలపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలన ఆఖరి రోజుల్లోనూ వైసీపీ కార్యకర్తల అధికార మదం తగ్గడం లేదన్నారు. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మల్లవరంలో సీనావతి సామిని అనే గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపటం దుర్మార్గం అని మండిపడ్డారు. టీడీపీ వాళ్లకు నీళ్లెందుకు ఇవ్వరు అని ప్రశ్నిస్తే చంపేస్తారా? తాగడానికి గుక్కెడు నీళ్లు అడిగితే ప్రాణాలు తీశారంటే జగన్ పాలన రాతియుగం కాక మరేంటి? తాగే నీళ్ల దగ్గర కూడా పార్టీల పేరుతో పక్షపాతం చూపించటం దౌర్భాగ్యం. పార్టీలు చూడం, కులం చూడం అంటూ డబ్బాలు కొట్టిన జగన్‌రెడ్డి దీనికి ఏం సమాధానం చెబుతారు? నా ఎస్సీ, నా ఎస్టీ అంటున్న జగన్‌రెడ్డికి వారిపై జరుగుతున్న మారణకాండ కనిపించటం లేదా? జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ, బీసీలపై అరాచకాలు పెరిగి పోయాయి. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే పల్నాడులో వైసీపీ కార్యకర్తలు కిరాతకంగా ప్రవర్తిస్తున్నారు. సామినిబాయిని చంపినవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. మరో 50 రోజుల్లో టీడీపీ జనసేన ప్రభుత్వం వస్తుంది. ఇప్పుడు అధికారమదంతో అరాచకం చేస్తున్న వారందరికీ బడితె పూజఖాయమని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# సునీత ప్రశ్నలపై జగన్ నోరువిప్పాలి

**- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల డిమాండ్**



అమరావతి (చైతన్యరథం): వివేకా హత్య కేసులో ఆయన కూతురు సునీతారెడ్డి అడిగిన జగన్‌రెడ్డి సమాధానాలు చెప్పగలరా అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య నిలదీశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ 2019, మార్చి 14 అర్ధరాత్రి బాబాయిని హత్య చేసిందెవరో జగన్‌రెడ్డికి తెలుసు అని సునీత ఢిల్లీలో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పారన్నారు. చెల్లెలు సునీత ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా? జగన్‌కు ఓటెయ్యద్దు, ఘోరంగా ఓడించండి అని సునీత చెప్పడం కంటే సిగ్గుమాలిన చర్య మరొకటి ఉంటుందా? గతంలో వివేకా హత్య గురించి టీడీపీ తరపున మేము అనేక ప్రశ్నలడిగినా సమాధానం చెప్పలేదు.. ఇప్పుడు మీ చెల్లెలు సునీతకైనా సమాధానాలు చెప్పండి. బాబాయి హంతకులు ఎవరో మీకు ముందే తెలుసని కుండబద్దలు కొట్టినట్లు సునీతమ్మ చెప్పింది. ఎంక్వైరీ చేస్తున్న అధికారులను, అప్రూవర్‌గా మారిన దస్తగిరిని మీరు బెదిరించలేదా? వారిపై కేసులు బనాయించలేదా? అవినాష్‌రెడ్డిపై అనుమానముందని సునీత చెబితే వదిలేయమని, లేకపోతే ఆయన బీజేపీలోకి పోతాడని సునీతతో జగన్ అనలేదా? జగనంటే నేనే.. నేనంటే జగన్ అనే సజ్జల ముఖంలో.. సునీత ప్రెస్‌మీట్ తరువాత జీవకళ పోయి ప్రేతకళ కనిపిస్తోంది. అందుకే ఇదంతా చంద్రబాబు కుట్ర అంటూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ కు నైతిక విలువలు ఉంటే సునీత అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానాలు చెప్పాలి. లేకుంటే వివేకా హంతకులు ఎవరో ఆయనకు తెలిసినట్లుగానే భావించాల్సి ఉంటుందని వర్ల రామయ్య స్పష్టంచేశారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

## గెలుపు పిలుపు

[illegible]

# మీడియాపై బరితెగింపా!?

*మీ అభిప్రాయం నాకు నచ్చకపోవచ్చు. మీ అభిప్రాయంతో నేను ఏకీభవించలేకపోవచ్చు. మీ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా, నిర్భయంగా చెప్పడానికి మీకు గల హక్కును కాపాడటానికి నా ప్రాణాలైనా ధారపోస్తా- వాల్టేర్.*

[illegible]




**ప్రపంచవ్యాప్తంగా 'రిపోర్టర్స్ విత్ అవుట్ బోర్డర్స్' అనే ఫ్రాన్స్‌కు చెందిన సంస్థ ప్రతి ఏటా 180 దేశాలలో పత్రికా స్వేచ్ఛ ఏ దేశంలో ఎలా ఉందో రేటింగ్‌లు ఇస్తుంది. ఈ సంస్థ ఐదు అంశాలను పరిగణలోకి తీసుకుని ర్యాంకింగ్‌లు ఇస్తుంది. రాజకీయ, చట్టపరమైన, ఆర్థిక, సామాజిక సాంస్కృతిక, జర్నలిస్టుల భద్రతలాంటి ఐదు అంశాలపై సర్వే చేసి నివేదికలను విడుదల చేస్తారు.**

**ఆ ప్రాతిపదికన పత్రికా కార్యాలయాలపై జరుగుతున్న దాడులు, జర్నలిస్టులపై వేధింపుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో ఉంది. కేవలం ప్రభుత్వ తప్పిదాలు, లోపాలను ఎత్తిచూపడమే నేరంగా భావించి, వారిపై కేసులు పెట్టి ముఖ్యమంత్రి ఉన్మాదంగా వ్యవహరిస్తూ సైకానంద ఆనందం పొందుతున్నారు. దీనితోపాటు జగన్‌రెడ్డి మెప్పు పొందేందుకు మంత్రులు కూడా ఆయా పత్రికలు, ఛానల్స్ యాజమాన్యాలపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.** [illegible]

-మన్నవ సుబ్బారావు

## మాటకు మాట



**సునీత ఎవరి ప్రతినిధిగా మాట్లాడుతున్నారో అందరికీ అర్థమైంది....: సజ్జల రామకృష్ణారెడ్డి**



[illegible]

# హంగులు, ఆర్భాటాలు వద్దు..
# శాశ్వత అభివృద్ధే ముద్దు !

- రాష్ట్రాభివృద్ధి టీడీపీ- జనసేన అధికారంతోనే సాధ్యం
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : హంగులు ఆర్భాటాలతో రాష్ట్ర అంటించి, రంగులు వేయడం అభివృద్ధి కాదని, దానికే అభివృద్ధి అని రాజమండ్రి ప్రజా ప్రతినిధి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 47వ డివిజన్ ... [illegible]

[illegible]

## వివేకా కుమార్తె ప్రశ్నలకు బదులేది జగన్?

- వైసీపీకి ఓటేయొద్దని సునీత చెబుతోంది
- చెల్లెలు ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము జగన్ కు ఉందా?
- టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ సవాల్



అమరావతి (చైతన్యరథం): వివేకా హత్యపై ఆయన కుమార్తె అడుగుతున్న ప్రశ్నలకు ఆమె అన్న జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని ... [illegible]

[illegible]

## సునీత ప్రెస్‌మీట్‌తో వివేకా హంతకులెవరో స్పష్టమైంది

- తల్లి, చెల్లెల్లు నమ్మని జగన్‌రెడ్డిని ప్రజలు నమ్ముతారనుకోవడం మూర్ఖత్వం
- టీడీపీ నేత వీరంకి వెంకట గురుమూర్తి



పొన్నూరు (చైతన్యరథం): ... [illegible]

ఏం ఉద్ధరించావని నీళ్ల సిద్ధమా స్తున్నావు?

[illegible]

## సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం



- రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాలుగా అరాచక పాలన
- జమాల్ హౌసింగ్ సొసైటీ బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీలో గద్దె అనురాధ

విజయవాడ తూర్పు (చైతన్యరథం): టీడీపీ, జనసేన పార్టీల సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ... [illegible]

[illegible]

## హోరా హోరీగా మంగళగిరి బ్యాడ్మింటన్ లీగ్ పోటీలు

- రెండవ రోజు 144 జట్ల మధ్య 72 మ్యాచ్‌లు



మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ లీగ్ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు ... 144 జట్ల మధ్య 72 మ్యాచ్ లు జరిగాయి. ... [illegible] ... గెలుపొందిన విజేతలకు రూ. లక్ష, రూ.75 వేలు, రూ.50 వేలు, రూ. 25 వేలు నగదు బహుమతులు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.


## ఓటు వేయకుంటే ప్రజాస్వామ్యానికే చేటు

- యువత తమ తొలి ఓటు రాష్ట్ర భవిష్యత్తుకు వినియోగించుకోవాలి
- దుగ్గిరాలలో పై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ కార్యక్రమం చేపట్టిన తెలుగుయువత

మంగళగిరి (చైతన్యరథం): ప్రజాస్వామ్య రక్షణ, భావితరాల భద్రత కోసం ... [illegible]



[illegible]


ఒక్కోసారి హంతకులు మనమధ్యే
ఉంటున్నా తెలియనట్లే ఉంటుంది.
పెదనాన్న 11.30 వరకు నాకోసం ప్రచారం చేశారని మార్చురీ వద్ద
అవినాష్ నాతో చెప్పారు.
అలా ఎందుకు చెప్పారో అర్థం కాలేదు.